# రూ.2 కోట్లతో మోడ్రన్ దోబీఘాట్

## టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్

సదాశివపేట, అక్టోబర్ 4: అత్యాధునిక సౌకర్యాలతో రూ.2కోట్లతో మోడ్రన్ దోబీఘాట్ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం సిద్దాపూర్ కాలనీలో రూ.2కోట్లతో నిర్మించనున్న దోబీఘాట్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రజకులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో దోబీఘాట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆధునిక యంత్రాలతో దోబీఘాట్‌లను ఏర్పాటు చేస్తుందన్నారు. యంత్రాలకు కూడా ఆర్డర్ ఇచ్చామని, త్వరిగతిన పనులు పూర్తి చేయాలన్నారు. నాణ్యతతో నిర్మాణ పనులు చేపట్టాలని, పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేదిలేదని అధికారులను హెచ్చరించారు. సీఎం కేసీఆర్ కులవృత్తుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేయాలని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎంను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందు పట్టణంలోని 16వ వార్డులో పద్మశాలి సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, గుండు రవి, విద్యాసాగర్‌రెడ్డి, ప్రకాశ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అంజన్న, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



దోబీఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

## మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

### సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



బహిరంగ సభ కోసం స్టేడియాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

జహీరాబాద్, అక్టోబర్4: ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఈనెల 7న జహీరాబాద్‌లో పర్యటించనున్నారని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం హోతి(కే) గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఆల్ఫా పరిశ్రమ సమీపంలో హెలీప్యాడ్ కోసం స్థల పరిశీలన, బహిరంగ సభ నిర్వహణ కోసం బాగారెడ్డి స్టేడియాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పని చేసి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. మంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందుగా హెలిక్యాప్టర్ ద్వారా జహీరాబాద్‌కు చేరుకుంటారని చెప్పారు. హోతి(కే) గ్రామంలో డబుల్ బెడ్‌రూంల పంపిణీ ఉంటుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చెంగల్ బాగన్న ముదిరాజ్ విగ్రహావిష్కరణ చేస్తారని వెల్లడించారు. చివరకు పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో అర్హులకు గృహలక్ష్మి పథకం మంజూరుపత్రాలను అంజేస్తారని చెప్పారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. మంత్రి పర్యటన కోసం పోలీసులు, పలు శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర బెవరేజెస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ జహీరాబాద్ సమన్వయ కర్త దేవీప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, డీఎస్పీ రఘు, ఆర్డీవో వెంకారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, తహసీల్దార్ రవీందర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి కొనసాగుతున్న రాజీనామాలు

### కంఠారెడ్డి బాటలో చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రమణ, ఎంపీటీసీ జయమ్మ

చిన్నశంకరంపేట, అక్టోబర్ 4: చిన్నశంకంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రగులుతూనే ఉంది. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేసిన నాయకులను కాదని ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన వారికి అధిష్టానం ప్రాధాన్యమివ్వడంతో మెదక్ డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసింది. కంఠారెడ్డికి మద్దతుగా బుధవారం చిన్నశంకరంపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు రమణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ తిరుపతిరెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రమణ అంబాజీపేట, ఎంపీటీసీ జయమ్మ మండల యూత్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులను కార్యకర్తలను అధిష్టానం గుర్తించడం లేదని ఆరోపించారు. ఏండ్ల తరబడి పార్టీ కోసం పని చేసిన నాయకులను పక్కనపెట్టి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన నాయకులకు ప్రాధాన్యమివ్వడం ఏమిటని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో మైనంపల్లి రోహిత్‌కు వ్యతిరేకంగా పని చేస్తామని తేల్చి చెప్పారు. తిరుపతిరెడ్డికి అండగా ఉంటామన్నారు. త్వరలోనే తమ భవిష్యత్తు నిర్ణయాన్ని ప్రకటిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చేస్తున్న నిర్ణయాల వల్ల ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు.

## వయోవృద్ధులను కంటికి రెప్పలా కాపాడాలి

- సంగారెడ్డి జిల్లా లీగల్‌సెల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి హనుమంతరావు
- ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 4: వయోవృద్ధులుసంతోషంగా గడపాలని సంగారెడ్డి జిల్లా లీగల్‌సెల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి హనుమంతరావు పేర్కొన్నారు. జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో హనుమంతరావు మాట్లాడుతూ వయోవృద్ధులను కంటికిరెప్పలా చూసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 కల్పిస్తున్న రక్షణహక్కులపై వయోవృద్ధులకు జడ్జి అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారి నగేశ్ మాట్లాడుతూ నేటి యువతకు వయోవృద్ధులు మార్గదర్శకంగా నిలవాలన్నారు. వయోవృద్ధులు తమ అనుభవాలతో భవిష్యత్ నిర్మాణానికి పాటుపడాలని కోరారు. జిల్లాలో నాలుగు సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్స్ ఉన్నాయన్నారు. అనంతరం వయోవృద్ధులను జడ్జి హనుమంతరావు, డీఆర్వో నగేశ్ సన్మానించారు. కార్యక్రమంలో పద్మావతి, డాక్టర్ గాయత్రీదేవి, అఖిలేష్‌రెడ్డి, చంద్రశేఖర్, వయోవృద్ధులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి హనుమంతరావు

## నేడు కొల్లూరులో డబుల్ ఇండ్ల పంపిణీ

- డ్రాలో ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు
- అందజేయనున్న మంత్రి హరీశ్‌రావు

రామచంద్రాపురం, అక్టోబర 4: కొల్లూరులో డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేయనున్నారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో నివసిస్తున్న పట్టణవాసులకు డబుల్ బెడ్‌రూంలు కేటాయిస్తున్నారు. ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా గురువారం కొల్లూరు టౌన్‌షిప్‌లో డబుల్ బెడ్‌రూంలను లబ్ధిదారులకు అందజేయనున్నారు. ఇప్పటికే డ్రాలో లబ్ధిదారులను గుర్తించారు. వారికి టౌన్‌షిప్‌లలో బ్లాకులు, అంతస్తులు, ఇంటి నెంబర్ కేటాయిస్తారు. కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్‌రూం టౌన్‌షిప్–2లో 5063, ఈదుల నాగులపల్లిలో 1845 ఇండ్లు, కొల్లూరు –1లో 157 ఇండ్లు, అమీన్‌పూర్ –1లో 176 ఇండ్లు లబ్ధిదారులకు కేటాయిస్తున్నారు. మొత్తంగా 7వేల 241 డబుల్‌బెడ్‌రూంలు ఇస్తున్నారు. ఇప్పటికే రాండమైజేషన్ కంప్యూ టర్ డ్రాలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. జూబ్లీహిల్స్, శేరిలింగంపల్లి, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల వారికి కొల్లూర్–2లో, బహదూర్‌పురా వారికి ఈదులనాగులపల్లిలో, యాకుత్‌పురా వారికి కొల్లూరు–1లో, అమీన్‌పూర్–1లో డబుల్ బెడ్‌రూంలు కేటాయించారు. మొత్తంగా 7241మందికి డబుల్ బెడ్‌రూంలు అందజేయనున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

★Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387

## సీఎం కేసీఆర్ హయాంలో గ్రామీణరోడ్లకు మహర్దశ

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న జడ్పీటీసీ సుప్రజావెంకట్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 4: సీఎం కేసీఆర్ హయంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు మండలంలో రూ.28కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.22కోట్లతో పటాన్‌చెరు ఓఆర్ఆర్ జంక్షన్ నుంచి పెద్ద కంజర్ల మీదుగా శివానగర్ వరకు రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. నందిగామలో రూ.మూడు కోట్లతో నిర్మించిన ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించారు. పెద్దకంజర్లనుంచి బేగంపేట్ వరకు రూ.11కోట్లతో రహదారిని విస్తరిస్తున్నామని చెప్పా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామాలకు రోడ్లతో, హైలెవల్ బ్రిడ్జిలను నిర్మించి గ్రామాలను అనుసంధానించామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ప్రభాకర్ ఎంపీపీ సుష్మశ్రీవేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సుప్రజావెంకట్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, బన్సీలాల్, లాలునాయక్, ఉమావతీగోపాల్, కృష్ణయాదవ్, సుమతీరాంచందర్, నరసింహా, రాజ్‌కుమార్, నారాయణరెడ్డి, నాగజ్యోతి లక్ష్మణ్, మమతాభిక్షపతి, వెంకట్‌రెడ్డి, పాండు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

సంగారెడ్డి, అక్టోబర్4: ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే మనసున్న మారాజు చింతా ప్రభాకర్ అని, ఈసారి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి సీఎంకు కానుక అందించాలని క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సంగారెడ్డికి వచ్చిన సందర్భంగా పీఆస్ఆర్ గార్డెన్‌లో పాస్టర్లు తరలివచ్చి టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ సమక్షంలో ఘనంగా పూలమాల వేసి సన్మానించారు. అంతకుముందు ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో ఉండే నాయకుడిని ప్రజలు గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుక అందించాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు క్రిస్టియన్లు తమ ప్రాణాలు లెక్కచేయకుండా పోరాటం చేశారని చింతా ప్రభాకర్ అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, పార్టీ పట్టణాధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నర్సింహులు, జైపాల్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, శ్రీహరి, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, మోహన్, పాస్టర్లు పాల్గొన్నారు.



చింతా ప్రభాకర్‌ను ఆశీర్వదిస్తున్న పాస్టర్లు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657